నాటిన ప్రతి మొక్కనూ
సంరక్షించాలి

• రంగారెడ్డి కలెక్టర్ శశాంక

రంగారెడ్డి, ఆగస్టు 9 (నమస్తే తెలంగాణ) : నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించాలని రంగారెడ్డి కలెక్టర్ శశాంక అధికారులకు సూచించారు. శుక్రవారం శంషాబాద్ మండలంలోని మల్కాపూర్ గ్రామ పరిధిలో అటవీ శాఖ నిర్వహించిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్‌తో కలిసి కలెక్టర్ పాల్గొని మొక్కను నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జీవకోటి మనుగడకు మొక్కలే ఆధారమ ని, పర్యావరణ సంరక్షణ అందరి బాధ్యత అని అన్నారు. ఈ ఏడాది 20 హెక్టార్లలో 33,500 మొక్కలను నాటాలని లక్ష్యంగా పెట్టుకోగా ఇప్పటికే 20 వేల మొక్కలు నాటినట్లు అటవీ అధికారులు కలెక్టర్‌కు వివరించారు. అటవీశాఖ అధికారితో కలిసి నడక దారిన వెళ్లిన కలెక్టర్ ఐదేండ్ల కింద నాటిన మొక్కలు, ప్లాంటేషన్‌ను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ ర్యాలీని ప్రారంభించారు. కార్యక్రమంలో చార్మినార్ సర్కిల్ కన్జర్వేటర్ సివాల రాంబాబు, డీఎఫ్‌వో సుధాకర్‌రెడ్డి, ఎఫ్‌డీవో వియానందరావు, ఎఫ్‌ఆర్‌వో ఇరిషాద్ పాల్గొన్నారు.

మల్కాపూర్ గ్రామ పరిధిలో నిర్వహించిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో మొక్కను నాటి నీరు పోస్తున్న రంగారెడ్డి కలెక్టర్ శశాంక

మొక్క నాటుతున్న రాష్ట్ర ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ శ్రీధర్, పక్కన చిత్రంలో వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్‌జైన్

మొక్కలు నాటి ప్రకృతిని కాపాడాలి
రాష్ట్ర ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ శ్రీధర్

వికారాబాద్, ఆగస్టు 9 : మొక్కలు నాటి ప్రకృతిని కాపాడాలని రాష్ట్ర ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ శ్రీధర్ అన్నారు. శుక్రవారం 'స్వచ్ఛదనం-పచ్చదనం'లో భాగంగా వికారాబాద్ జిల్లా కొండాపూర్, అనంతగిరి అటవీ ప్రాంతాల్లో అటవీ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన వన మహోత్సవంలో ఆయన వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్‌జైన్‌తో కలిసి పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జైదుపల్లి పాఠశాల విద్యార్థులతో ముచ్చటిస్తూ... భవిష్యత్తులో ఏ రంగాన్ని ఎంచుకుంటారని అడిగి తెలుసుకున్నారు. పర్యటనలో భాగంగా కమిషనర్ , కలెక్టర్ అధికారులతో కలిసి అటవీ ప్రాంతంలోని హిల్ వ్యూ పాయింట్ నుంచి అటవీ అం దాలను తిలకించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ సుధీర్, ట్రైనీ కలెక్టర్ ఉమాహారతి, జిల్లా అటవీ శాఖ అధికారి జ్ఞా నేశ్వర్, జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, డీపీఎస్‌వో హనుమంతరావు, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ దశరథ్, జిల్లా సూపరింటెండెంట్ విజయ భాస్కర్, ఆబ్కారీ, అటవీ శాఖ అధికారులు, జైదుపల్లి పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

బృందావన్ డిస్టిలరీ పరిశీలన

రాష్ట్ర ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ శ్రీధర్ శుక్రవారం జిల్లాలో ఎక్సైజ్‌శాఖ ఏర్పా టు చేసిన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మొదట పూడూరులోని బృందావన్ డిస్టిలరీ ని పరిశీలించారు. అక్కడి నుంచి వన మహోత్సవంలో పాల్గొని మొక్కను నాటారు. ఆ తర్వాత జిల్లా ఎక్సైజ్ కార్యాలయంలో జరిగిన సమీక్షలో పాల్గొని ఎక్సైజ్ క్రైమ్, రెవెన్యూ విషయాలను సమీక్షించి అధికారులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.

మాజీ మంత్రి కేటీఆర్‌ను కలిసిన రాంబల్‌నాయక్

మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు, ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు రాంబల్‌నాయక్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని కేటీఆర్‌ను హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్ఎస్ పాలనలోనే గిరిజనులు, ఆదివాసులకు ప్రభుత్వ ఫలాలు అందాయని, గిరిజన గూడెలు, తం డాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

-షాద్‌నగర్, ఆగస్టు 9

మొక్క నాటి నీరు పోస్తున్న ఆర్‌డీఎంఏ ఆఫీసర్ శ్రీనివాస్‌రావు, మున్సిపల్ కమిషనర్ వెంకన్న

స్వచ్ఛతను అందరూ పాటించాలి
ఆర్‌డీఎంఏ ఆఫీసర్ శ్రీనివాస్‌రావు

షాద్‌నగర్ టౌన్, ఆగస్టు 9: షాద్‌నగర్ మున్సిపాలిటీలో కొనసాగుతున్న స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని ఆర్‌డీఎంఏ(రీజినల్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్)ఆఫీసర్ శ్రీనివాస్‌రావు శుక్రవారం పరిశీలించారు. కార్యక్రమానికి సంబంధించిన వివరాలను మున్సిపల్ కమిషనర్ వెంకన్నను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా డంపింగ్‌యార్డు వద్ద జరుగుతున్న బయోమైనింగ్ పనులను పర్యవేక్షించడంతోపాటు ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ ఖాళీ స్థలాలు, ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, వసతి గృహాలు, పీహెచ్‌సీలు, బస్టాండ్‌లో చేపట్టిన శుభ్రత కార్యక్రమాలు, నర్సరీని పరిశీలించారు. స్వచ్ఛతను అందరూ పాటించాలన్నారు. ఫ్రైడే డ్రై డే కార్యక్రమం గురించి మహిళా సంఘాలకు సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం పట్టణంలోని ఆర్‌డబ్ల్యూఎస్ సంపు వద్ద మొక్క నాటి నీరు పోశారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకుందాం

ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్ అన్నారు. ఫ్రై డే డ్రై డే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పట్టణంలోని తన నివాసంలో భార్య మహేశ్వరితో కలిసి ఆయన స్వచ్ఛత కార్యక్రమాన్ని నిర్వహించారు. పూల మొక్కల కుండీలను శుభ్రం చేశారు.

విరివిగా మొక్కలు నాటాలి

చేవెళ్ల రూరల్ : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్ అన్నారు. శుక్రవారం శంకర్‌పల్లి మండలంలోని మోకిల గ్రామంలోని రైతువేదిక వద్ద, మున్సిపల్ పరిధి బుల్కాపూర్‌లోని 4,5 వార్డుల్లో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ఆమె మొక్కలు నాటి నీరు పోశారు. అనంతరం మాట్లాడుతూ.. భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. ఈ సందర్భంగా బుల్కాపూర్‌లోని డంపింగ్‌యార్డు, మోకిలాలోని క్రీడా ప్రాంగణం, పల్లె ప్రకృతి వనం, హరితహారం నర్సరీలను పరిశీలించి వాటి నిర్వహణ బా గుందని అధికారులు, సిబ్బందిని అభినందించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీడీవో వెంకయ్యగౌడ్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, మున్సిపల్ వైస్‌పర్సన్ విజయలక్ష్మీప్రవీణ్‌కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకటరాంరెడ్డి, ఎంపీవో రాజు, శంకర్‌పల్లి మండల ప్రత్యేకాధికారి రమాదేవి, ఎంఈవో అక్బర్, మోకిలా, దొంతాన్‌పల్లి గ్రామాల పంచాయతీ సెక్రటరీలు ప్రమీల, రియాజ్, మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

మోకిలా రైతువేదిక వద్ద మొక్క నాటి నీరు పోస్తున్న రంగారెడ్డి అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్

కొంగరకలాన్‌లో పంటను పరిశీలిస్తున్న వ్యవసాయ శాఖ అధికారిణి గీతారెడ్డి

పంటల వివరాలను ఆన్‌లైన్ చేయించుకోవాలి
వ్యవసాయాధికారిణి గీతారెడ్డి

ఆదిబట్ల, ఆగస్టు 9 : రైతులు సాగు చేసిన పంటల వివరాలను ఆన్‌లైన్‌లో ఎంట్రీ చేయించుకోవాలని రంగారెడ్డి జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి గీతారెడ్డి అన్నారు. శుక్రవారం ఆదిబట్ల మున్సిపాలిటీ పరిధిలోని కొంగకలాన్ గ్రామంలో పర్యటించి రైతులు సాగు చేసిన పంటలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. వారికి పంటల సాగులో పలు సూచనలు చేశారు. రైతులు తప్పనిసరిగా వ్యవసాయశాఖ అధికారుల సలహాలు పాటించాలన్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి వచ్చే పంటలను సాగు చేయాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయశాఖ అధికారి వరప్రసాద్‌రెడ్డి, విస్తరణాధికారి రఘు, రైతులు పాల్గొన్నారు.

కాలుష్యరహిత సమాజం కోసం..

మంచాల : కాలుష్య రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పంచాయతీరాజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ జాన్‌వెస్లీ అన్నారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆయన మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి తాగు నీటి ట్యాంకులు, పల్లెప్రకృతి వనాలు, పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. ముందుగా అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యక్తిగత శుభ్రతతో సీజనల్ వ్యాధులను అరికట్టొచ్చన్నారు. కార్యక్రమంలో మంచాల మండల ప్రత్యేకాధికారిణి సుభాషిణి, ఎంపీడీవో బాల శంకర్ , వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

మొక్క నాటుతున్న పంచాయతీరాజ్ డిప్యూటీ కమిషనర్ జాన్‌వెస్లీ

పల్లెల్లో పచ్చదనాన్ని పెంచాలి
రంగారెడ్డి డీఆర్ డీవో పీడీ శ్రీలత

యాచారం, ఆగస్టు 9 : పల్లెల్లో పచ్చదనాన్ని పెంపొందించాలని రంగారెడ్డి డీఆర్‌డీవో పీడీ శ్రీలత అన్నారు. మండలంలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గున్‌గల్ గ్రామంలో 75 వన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె స్థానిక అధికారులతో కలిసి మొక్క నాటి మాట్లాడారు. వనమహోత్సవంలో భాగంగా ప్రతి గ్రామంలోనూ విధిగా మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. గ్రామాల్లోని వీధులు, మురుగు కాల్వలు, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల ఆవరణలు, రోడ్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు. జనావాసాల మధ్య దోమలను నివారించి సీజనల్ వ్యాధులను అరికట్టాలన్నారు. ముఖ్యంగా ప్లాస్టిక్‌ను పూర్తి స్థాయిలో నిషేధించాలన్నారు. గ్రామాల్లో తడి, పొడి చెత్త బుట్టలను ప్రతి ఒక్కరూ వినియోగించుకునేలా అధికారులు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో నరేందర్‌రెడ్డి, ఎంపీవో శ్రీలత, వ్యవసాయ అధికారి సందీప్, పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గున్‌గల్ గ్రామంలో మొక్క నాటిన డీఆర్‌డీవో పీడీ శ్రీలత

విధులు బహిష్కరించి నినాదాలు చేస్తున్న న్యాయవాదులు

విధులు బహిష్కరించి.. నిరసన తెలిపి..

పరిగి, ఆగస్టు 9 : జనగామ పోలీస్‌స్టేషన్‌లో న్యాయవాద దంపతులపై దాడికి పాల్పడిన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మూడో రోజు శుక్రవారం పరిగి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులు బహిష్కరించారు. పోలీసులపై వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని, అప్పటివరకు తమ ఆందోళన కొనసాగుతుందని వారు స్పష్టం చేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి భక్త కుమార్, న్యాయవాదులు లింగం, వెంకట్‌రెడ్డి, ఆనంద్‌గౌడ్, నర్సింహారావు, గౌస్‌పాషా, గోపాల్, వేణుగోపాల్, కైసర్ పాషా, ఎస్.శ్రీనివాస్‌రెడ్డి, శివారెడ్డి, రాజేందర్‌గౌడ్ పాల్గొన్నారు.

ప్రతి గ్రామంలో ఆరు వేల మొక్కలు నాటాలి
రంగారెడ్డి జడ్పీ సీఈవో కృష్ణారెడ్డి

ఇబ్రహీంపట్నం రూరల్ : మొక్కల పెంపకం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని రంగారెడ్డి జడ్పీ సీఈవో కృష్ణారెడ్డి అన్నారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆయన మండలంలోని పోల్కంపల్లి, నాగన్‌పల్లి గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడమే కాదు.. వాటిని సంరక్షించాలన్నారు. ప్రతి గ్రామంలోనూ ఆరు వేల మొక్కలకు తగ్గకుండా నాటాలని సూచించారు. రైతులు తమ పొలంగట్ల వెంట ఆదాయాన్ని సమకూర్చే పండ్లు, టే కు, వేప తదితర మొక్కలను నా టుకోవాలన్నారు. నాగన్‌పల్లి, పో ల్కంపల్లి గ్రామాల్లో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం కింద చేపట్టిన పలు రకాల పనులను ఆయన ప్రత్యేకాధికారి నవీన్‌కుమార్‌రెడ్డి, ఎంపీడీవో వెంకటమ్మలతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీవో లక్పతినాయక్, ఏపీవో తిరుపతాచారి, పంచాయతీ కార్యదర్శులు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

పోల్కంపల్లిలో మొక్క నాటుతున్న రంగారెడ్డి జడ్పీ సీఈవో కృష్ణారెడ్డి

రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

మాట్లాడుతున్న రంగారెడ్డి జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ దామోదర్

షాబాద్, ఆగస్టు 9 : వైద్య సిబ్బంది రోగులకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్యం అందించాలని రంగారెడ్డి జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ దామోదర్ అన్నారు. శుక్రవారం డివిజన్ కార్యాలయంలో అన్ని మండలాల కు చెందిన వైద్య సిబ్బందితో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఇటీవల బదిలీల్లో భాగంగా డివిజన్‌లోని ఆయా ప్రభుత్వ దవాఖానలకు నలుగురు కొత్త డాక్టర్లు, 41 మంది పారామెడికల్ సిబ్బంది వచ్చారని తెలిపారు. వారికి ఆయన పలు సూచనలు చేశారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని సక్సెస్ చేయాలన్నారు. అలాగే ఫ్రై డే డ్రై డేనూ పకడ్బందీగా నిర్వహించాలని, విధుల్లో నిర్లక్ష్యం వహించొద్దని సూచించారు. ప్రతి ఆరోగ్య ఉప కేంద్రంలో సిబ్బంది ఉండి ప్రతి శుక్ర, సోమవారాల్లో గర్భిణులకు పరీక్షలు చేయాలని, ప్రతి మంగళవారం ఆరోగ్య కార్యక్రమం నిర్వహించాలని, ప్రతి బుధ, శనివారాల్లో టీకాలు వేయాలని సూచించారు. కార్యక్రమంలో సీహెచ్‌వో సంతోష, బలరాం డివిజన్‌లోని అన్ని దవాఖానల వైద్యాధికారులు పాల్గొన్నారు.

ట్రాఫిక్‌పై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఏసీపీ

మైనర్లు వాహనాలు నడపొద్దు

చేవెళ్ల టౌన్, ఆగస్టు 9: విద్యార్థులు లైసెన్స్ పొందిన తర్వాతే వాహనాలు నడపాలని రాజేంద్రనగర్ డివిజన్ ట్రాఫిక్ ఏసీపీ బాలాజీనాయక్ అన్నారు. శుక్రవారం చేవెళ్ల మండల కేంద్రంలోని సిల్వర్ డెల్ స్కూల్‌లో చేవెళ్ల ట్రాఫిక్ సీఐ వెంకటేశం ఆధ్వర్యంలో విద్యార్థులకు ట్రాఫిక్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ.. మైనర్లు వాహనాలు నడపొద్దని..మైనర్లకు వాహనాలిస్తే వారి తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అంతేకాకుండా ట్రిపుల్ రైడింగ్, మొబైల్ డ్రైవింగ్ రాంగ్ రూట్లో డ్రైవింగ్, స్పీడ్ డ్రైవింగ్ వల్ల కలిగే దుష్ఫలితాల గురించి వివరించారు. అదేవిధంగా రోడ్డుపై వెళ్లేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. విద్యార్థులు బస్సు ఆగిన తర్వాతే బస్సు ఎక్కడం..దిగడం చేయాలన్నారు. బస్సు వెళ్లేటప్పుడు చేతులు, తల కిటికీ అద్దాల బయట పెట్టొద్దన్నారు. కార్యక్రమంలో చేవెళ్ల ట్రాఫిక్ పోలీసులు, టీచర్లు పాల్గొన్నారు.

వసతి గృహాల్లో మౌలిక వసతులు కల్పించాలి

వసతి గృహాల్లో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలని రాష్ట్ర శాసనసభాపతి, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. శుక్రవారం వికారాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని పలు మండ లాల్లో ఉన్న వసతి గృహాల అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వసతి గృహాల్లోకి వచ్చే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. చదు వు విషయంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. జిల్లా, డివిజన్ స్థాయిల అధికారులు వసతి గృహాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. కార్యక్రమం లో జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి మల్లే శం, వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి ఉపేందర్, షెడ్యూల్ తెగల అభివృద్ధి శాఖ అధికారి కమలాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. -వికారాబాద్, ఆగస్టు 9

27న వికారాబాద్‌లో అలింకో క్యాంపు

బొంరాస్‌పేట, ఆగస్టు 9 : ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల కోసం వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఈ నెల 27న అలింకో క్యాంపు నిర్వహిస్తున్నట్లు ఐఈఆర్‌పీ టీచర్ వేణుగోపాల్ తెలిపారు. అంగవైకల్యం, బుద్ధిమాంద్యం, వినికిడి లోపం, మాట్లాక పోవడం, అంధత్వం మొదలగు సమస్యలతో బాధపడుతున్న విద్యార్థులకు అలింకో సంస్థ ద్వారా ట్రై సైకిళ్లు, హియరింగ్ బర్డ్స్, స్పీకింగ్, లిజనింగ్ మొదలైన పరికరాలను ఉచితంగా అందజేస్తారన్నారు. శుక్రవారం మండలంలో ని టేకులగడ్డ తండా పాఠశాలను వేణుగోపాల్ సందర్శించి ఇద్దరు ప్రత్యేక అవసరాలు ఉన్న విద్యార్థులను క్యాంపునకు తీసుకురావాలని తల్లిదండ్రులకు సూచించారు. త మ వెంట ఆదాయ ధ్రువపత్రం, విద్యార్థి ఆధార్‌కార్డు, సదరం సర్టిఫికెట్, రెండు ఫొటోలు, యూడీఐడీ ఎన్‌రోల్‌మెంట్ సర్టిఫికెట్‌లను తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం గోపాల్ పాల్గొన్నారు.